## అమరజీవి ప్రాణ త్యాగ ఫలితమే తెలుగు జాతి ఉనికి -రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



అమరావతి, మార్చి 16 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) పట్టుదలకు, కార్యదక్షతకు మారుపేరు అమరజీవి పొట్టి శ్రీరాములని, ఆయన ప్రాణ త్యాగ ఫలితమే తెలుగు జాతి ఉనికి అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత కొనియాడారు. అమరజీవి పొట్టి శ్రీరాముల 125 జయంతి సందర్భంగా తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆయన విగ్రహానికి పూల మాలలు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఉమ్మడి మద్రాసులో తెలుగు వారికి ఎన్నో అవమానాలు జరిగేవని, వాటిని తాళలేక పొట్టి శ్రీరాములు ప్రత్యేక రాష్ట్రం కోసం 58 రోజుల పాటు ఆమరణ దీక్ష చేశారని గుర్తు చేశారు. ప్రత్యేక రాష్ట్ర సాధనకు 1952 అక్టోబర్ 19న మద్రాసులోని బులుసు సాంబమూర్తి ఇంట వద్ద ఆమరణ నిరాహారదీక్ష ప్రారంభించారన్నారు. అదే పట్టుదలతో 58 రోజుల పాటు ఆమరణ దీక్ష చేసిన 15 డిసెంబర్ 1952 రాత్రి చివరి శ్వాస విడిచిపెట్టారని అన్నారు. ఆయన ప్రాణ త్యాగ ఫలితమే తెలుగు జాతికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందన్నారు. పొట్టి శ్రీరాముల పట్టుదలను మహాత్మ గాంధీ మెచ్చుకొనలేకుండా ఉండలేకపోయేవారన్నారు. పొట్టి శ్రీరాముల వంటి నాయకులు పది మంది ఉంటే భారతదేశానికి ఏడాదిలోనే స్వాతంత్ర్య తీసుకురావొచ్చిన అప్పట్లో మహాత్ముడు కొనియాడే వారన్నారు. మహాత్ముని వ్యాఖ్యల బట్టే అర్థమవుతోందని పొట్టి శ్రీరాములు ఎంతటి పట్టుదల కలిగిన వ్యక్తో అని అన్నారు. హరిజనోద్ధరణకు పొట్టి శ్రీరాములు విశేష కృషి చేశారన్నారు. దేవాలయాల్లో హరిజనులకు ప్రవేశం కోసం కూడా పొట్టి శ్రీరాములు మద్రాసులో ఆమరణ దీక్ష చేసిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. తెలుగు జాతి కోసం ప్రత్యేక రాష్ట్రం కావాలంటూ ప్రాణాలు అర్పించిన పొట్టి శ్రీరాముల సేవలు భావితరాలకు తెలియాలన్న ఉద్దేశంతో ఆయన వర్ధంతిని ఆత్మార్పణ దినంగా సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారన్నారు. ప్రతి ఏటా డిసెంబర్ 15న రాష్ట్ర కార్యక్రమంగా, అధికారికంగా ఆత్మార్పణ దినం నిర్వహించాలని ఆదేశాలు జారీచేశారన్నారు. ఆయన జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తూ, అమరావతిలో 6.80 ఎకరాల్లో అమరజీవి పొట్టి శ్రీరాముల స్మృతి వనం ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఆ వనంలో అమరజీవి 58 రోజుల ఆమరణ దీక్షకు గుర్తుగా మోమొరీయల్ ట్రస్ట్ 58 అడుగుల పొట్టి శ్రీరాముల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసిందన్నారు. పొట్టి శ్రీరాముల బాటలోనే నడుస్తూ సీఎం చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారన్నారు. తెలుగుజాతి ఉన్నంత వరకు పొట్టి శ్రీరాములు జీవించే ఉంటారన్నారు. పొట్టి శ్రీరాముల పట్టుదల, అంకుఠిత దీక్ష నేటి యువతకు ఎంతో అవసరమని మంత్రి సవిత తెలిపారు.

## యాడికి మండలంలో రైతన్న మీకోసం వారోత్సవాలు





యాడికి మార్చి 16 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండలంలోని అన్ని గ్రామాల్లో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాష తెలియజేశారు. గ్రామాలలోని రైతులకు ఎల్ నినో ప్రభావం గురించి అలాగే ముందస్తు విత్తు నాటుకోవడం గురించి పంటల భీమా గురించి అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా రైతులు అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్




పడని రైతులు ఎవరైనా ఉంటే వారిని గుర్తించి వారి వివరాలను సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తో పాటు రైతులకు ఏపీ ఎయిమ్స్ యాప్ డౌన్లోడ్ చేయించి దాని ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలు వివరించడం జరిగింది..

## ఎరువుల వినియోగాన్ని రైతులు తగ్గించాలి.



నేటి శుభోదయ- వెలుగోడు: నంద్యాల జిల్లా ప్రతినిధి : వెలుగోడు మండలం లోని అన్ని గ్రామాలలో సోమవారం రైతన్న మీ కోసం కార్యక్రమం ఆయా కమిటీ మెంబెర్స్ తో నిర్వహించడం జరిగిందని వ్యవసాయ అధికారిణి స్వాతి అన్నారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ వంగాల కృష్ణారెడ్డి, టీడీపీ మండల పార్టీ ప్రెసిడెంట్ కలాం , పశు సంవర్ధక శాఖ ఏ డి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వెలుగోదు పట్టణం లో రైతన్న మీ కోసం నిర్వహించడం జరిగింది. రైతులకు పంచ సూత్రాలు, ఎలినో ఎఫెక్ట్ వలన రైతులు తీసుకోవలసిన జాగ్రత్త లు , ఎరువుల వినియోగం తగ్గించడం పై, పిఎండిఎస్ కిట్స్ వినియోగం పై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో రైతులు , వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేద ముస్లింలకు అండగా ముస్లిం సహారా ఫౌండేషన్

## నిరుపేద ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ

యాడికి మార్చి 16 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : ముస్లింలకు పవిత్రమైన రంజాన్ మాసంను పురస్కరించుకుని యాడికి మండల కేంద్రంలోని ముస్లిం సహారా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం రంజాన్ తోపా ను 50 వేల రూపాయలు విలువగల 50 కుటుంబాల నిరుపేద ముస్లిం లకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ.. త్యాగానికి ప్రతీక రంజాన్ అని,రంజాన్ ను పురస్కరించుకుని పేదలకు తోఫాను ఇస్తున్న ముస్లిం సహారా ఫౌండేషన్ సభ్యులను పలువురు అభినందించారు. ప్రతి ఒక్కరు సోదర భావంతో పండుగ జరుపుకునే విధంగా తోఫా పంపిణీ చేయడం హర్షణీయమని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ మెకానిక్ హాజీవలి, వేములపాడు మహబూబ్ బాషా, బేల్దారి ఖాజా,పోస్ట్ మ్యాన్ మహబూబ్ బాషా, మస్తాన్, టైలర్ చాంద్ బాషా, మెకానిక్ ఖాదర్, డ్రైవర్ భాష తదితరులు పాల్గొన్నారు...

## నంద్యాల జిల్లా లో 25 వేల మంది 10 వ తరగతి పరీక్షలు రాయనున్నారు

నేటి శుభోదయ నంద్యాల జిల్లా ప్రతినిధి : నంద్యాల నేటి నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు జరగనున్నా 10 వ తరగతి పరీక్షలు... నంద్యాల జిల్లా వ్యాప్తంగా 25,035 మంది హాజరుకానున్నారు... 15,942 మంది ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఉండగా , బాలికలు 8502 , బాలురు 7440... ప్రైవేట్ పాఠశాలలకు చెందిన వారు 9093 మంది ఉండగా విరిలో 3494 బాలికలు , 5599 బాలురు ఉన్నారు.

130 పరీక్షా కేంద్రాలు ఉండగా 1300 మంది ఇన్విజిలేటర్ లు , 264 మంది సిబ్బంది , 190 మంది చీఫ్ సూపరింటెండెంట్ లు , 130 మంది అధికారులు , 38 మంది సిట్టింగ్ స్క్వాడ్ , 6 మంది ఫ్లైయింగ్ స్క్వాడ్ లు పర్యవేక్షిస్తున్నారు...నంద్యాల జిల్లాలో 8 సమస్యాత్మక కేంద్రాలు నోస్సం , రుద్రవరం , చాపి రేవుల , చాబోలు , వెలుగోడు , అంకిరెడ్డిపల్లె జడ్పీ ఉన్నత పాఠశాల , నందికొట్కూరులోని బాలికల జడ్పీ ఉన్నత పాఠశాల , చాగలమ ర్రిలోని బాలురు జడ్పీ ఉన్నత పాఠశాలలు సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించి సిసి కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహిస్తున్నారు...

## నంద్యాల సర్వజన ఆసుపత్రి ఉద్యోగులు ఆత్మహత్య ప్రయత్నం



నేటి శుభోదయ నంద్యాల జిల్లా ప్రతినిధి : నంద్యాల నంద్యాల సర్వజన ఆసుపత్రిలో పనిచేస్తున్న





ఈగల్ హంటర్ సంస్థకు చెందిన ముగ్గురు సూపర్వైజర్లు ఫినాయిల్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం కలకలం రేపింది. నాగన్న, చెన్నయ్య, ఆది అనే ముగ్గురు ఈ ఘటనకు పాల్పడ్డారు. వారిని వెంటనే ఆసుపత్రి సిబ్బంది గుర్తించి చికిత్స అందించడంతో ప్రాణాపాయం తప్పినట్లు సమాచారం. బాధితులు మాట్లాడుతూ, గతంలో ఎంఓయూ ప్రకారం జీతాలు ఇవ్వాలని ధర్నాలు చేసిన విషయాన్ని కారణంగా చూపిస్తూ తమను కక్షపూరితంగా సూపర్వైజర్ పోస్టుల నుంచి సెక్యూరిటీ గార్డులుగా మార్చారని ఆరోపించారు. 2014 నుంచి నంద్యాల ఆసుపత్రిలో పనిచేస్తున్నప్పటికీ తమపై ఎలాంటి ఫిర్యాదులు లేకపోయినా ఇతర జిల్లాలకు బదిలీ చేసి అవమానకరంగా విధులు మార్చారని వారు తెలిపారు. అయితే ఈగల్ హంటర్ సంస్థ ప్రతినిధులు మాత్రం ఎంఓయూ నిబంధనల ప్రకారం సూపర్వైజర్ పోస్టుకు డిగ్రీ అర్హత తప్పనిసరి అని పేర్కొన్నారు. కొత్త నిబంధనల ప్రకారం అర్హత ఉన్న వారినే సూపర్వైజర్లుగా కొనసాగిస్తున్నామని తెలిపారు. ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఆంధ్ర రాష్ట్ర సాధన పోరాట యోధుడు పొట్టి శ్రీరాములు ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్




జంగారెడ్డిగూడెం మార్చి 16 ( నేటి శుభోదయ ప్రతినిధి కోసనం (ప్రేమ్ కిరణ్) ఆర్యవైశ్య ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతి ఆంధ్ర రాష్ట్ర సాధన పోరాట యోధుడు అమరజీవి పొట్టి శ్రీరాములని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు జంగారెడ్డిగూడెం పట్టణంలోని మున్సిపల్ ఆఫీస్ దగ్గర ఉన్న అమరజీవి పొట్టి శ్రీరాముల విగ్రహానికి జంగారెడ్డిగూడెం పట్టణ ఆర్యవైశ్య మరియు కూటమి నాయకుల ఆధ్వర్యంలో జరిగిన 125వ జయంతి కార్యక్రమానికి ఎమ్మెల్యే రోషన్ కుమార్ ముఖ్య అతిధిగా హాజరై శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు జీవితం మనకు స్వాతంత్ర్యోద్యమం సామాజిక సేవ రాష్ట్ర సాధనలో అమరత్వాన్ని చాటిందన్నారు తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం రావాలనే ఆకాంక్షతో 1952 అక్టోబర్ పంతోది న మద్రాసులో నిరాహార దీక్ష ప్రారంభించి ఏభై ఎనిమిది రోజుల దీక్షలో శరీరం కృశించినా పట్టు విడువలేదని1952 డిసెంబర్ పదిహేను న అసువులు బాసారనిఆయన చేసిన త్యాగంతో అప్పటి కేంద్రం దిగొచ్చి 1953 అక్టోబర్ ఒకటి న కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందని ఇది భాషా ఆధారిత రాష్ట్రాల నిర్మాణానికి మైలురాయన్నారు పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తుళ్లూరు సమీపంలో 6.8 ఎకరాల్లో నిర్మించిన స్రూతి వనంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతిని పురస్కరించుకుని ఆయన చేసిన ఏభై ఎనిమిది రోజుల ఆమరణ దీక్షకు గుర్తుగా ఏభై ఎనిమిది అడుగుల కాంస్య విగ్రహాన్ని కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ఆధ్వర్యంలో సోమవారం ఆవిష్కరిచారన్నారు నేటి యువత ఆయన త్యాగాన్ని గుర్తుంచుకొని తెలుగు గొప్పతనాన్ని ఐక్యతను కాపాడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులతో పాటు పట్టణ నాయకులు మండల నాయకులు కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## రైతన్నా మీ కోసం కార్యక్రమాన్ని ఆవిష్కరించిన కొండ్రెడ్డి కిషోర్



జంగారెడ్డిగూడెం మార్చి 16 ( నేటి శుభోదయ ప్రతినిధి కోసనం (ప్రేమ్ కిరణ్) ఖరీఫ్ సీజన్లో సాగు విధానాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు ఈ నెల 16 నుంచి పది రోజులపాటు ప్రభుత్వం 'రైతన్నా మీ కోసం కార్యక్రమాన్ని జంగారెడ్డిగూడెం టిడిపి పట్టణ అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్ ఇంటివద్ద నుంచి ప్రారంభించడం జరిగిందని అని వ్యవసాయ అధికారి సి.పవన్ కుమార్ తెలిపారు వ్యవసాయాభివృద్ధికి ఊతమిచ్చే పంచ సూత్రాలు నీటి భద్రత డిమాండ్ ఆధారిత పంటలు అగ్రిటెక్ ఫుడ్ ప్రాసెసింగ్ ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు ద్వారా రానున్న ఖరీఫ్ సీజన్లో సాగు విధానాలపై రైతులకు మా సిబ్బంది ఇంటి ఇంటికి తిరిగి ఒక పాంప్లెట్ ద్వారా అవగాహన కల్పిస్తారాని ఎల్నినో నేపథ్యంలో ముందస్తు అంచనా ప్రకారం ప్రాంతాల వారీగా వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఉండే వంగడాలను రైతులు సాగు చేసుకోవాలని రైతుసేవా కేంద్రం పరిధిలోని వ్యవసాయ అనుబంధ శాఖల సిబ్బంది సహకార నీటి సంఘాల సభ్యులతో కలిసి నిర్దిష్ట కార్యాచరణతో రైతన్న మీ కోసం కార్యక్రమం రైతుల వద్దకు తీసుకుని వెళ్ళడం జరుగుతుంది అని ప్రకృతి వ్యవసాయ విధానాలపై రైతులకు అవగాహన వర్షాభావం ఎండతీవ్రత ఎక్కువగా ఉన్న పరిస్థితుల్లో నేల నీరును సంరక్షించే వివిధ ప్రకృతి వ్యవసాయ విధానాలపై రైతులకు ముందస్తు అవగాహన ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని వ్యవసాయ అధికారి తెలియజేశారు జంగారెడ్డిగూడెం పట్టణ టిడిపి అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్ మాట్లాడుతూ ఇది రైతన్న ప్రభుత్వం అని రైతుకు అండగా ఉండడానికి అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ నిధులు విడుదల చేసి రైతులకు ఆర్థిక భరోసా ఇవ్వడం సంతోషంగా ఉందని తెలియజేశారు మూడు విడతల్లో ప్రతి రైతుకు ఇరవై వేల రూపాయలు నేరుగా రైతు అకౌంట్లో జమ చేయడం జరిగిందని జంగారెడ్డిగూడెం మండలంలో8291 మంది రైతులకు గాను 4,97,46,000రూ రైతుల ఖాతాలో జమ అయ్యాయని తెలియజేశారు ఇది మాటల ప్రభుత్వం కాదు అని సూపర్ సిక్స్ విజయవంతంగా ఎన్డీఏ ప్రభుత్వం నెరవేర్చిందని ప్రజలందరూ ఇది మంచి ప్రభుత్వం కింద భావిస్తున్నారని ఆయన తెలియజేశారు రైతన్న మీకోసం ద్వారా వ్యవసాయ అనుబంధ శాఖల సిబ్బంది ఇంటింటికి తిరిగి రైతులకు అందే సంక్షేమ పథకాల గురించి తెలియజేయడమే కాకుండా రైతులకు కావలసిన వ్యవసాయ యాంత్రీకరణ మొదలైన వాటి గురించి ప్రభుత్వానికి తెలియజేయడానికి ఇది ఒక సువర్ణ అవకాశం అని రైతుల తరపున ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ ఎం పి ఈ ఓ లు జి.ఫణి కుమార్ సోనియా ఉద్యానవన శాఖ అధికారి ధీరజ్ కుమార్ వి ఆర్ ఓ బాజీ మార్కెట్ కమిటీ సూపర్వైజర్ కళాధర్ కూటమి నాయకులు రైతులు పాల్గొనడం జరిగింది

# అందరం కలిసి పనిచేస్తే సమస్యలు పరిష్కారం గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**తాసిల్దార్ కార్యాలయం వద్ద రూ.6.77 కోట్లతో 33/11కేవీ....విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే7**

**దేశంలో విద్యుత్ ట్రూ డౌన్ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే: ఎమ్మెల్యే రాము**

**-ప్రజలు,ఆక్వా రైతులకు నాణ్యమైన విద్యుత్ అందిస్తాం: ఎమ్మెల్యే రాము**

**ప్రజల కోణం నుండి ఆలోచిస్తూ...సమస్యల పరిష్కారానికి కృషి: ఎమ్మెల్యే రాము**

**-గుడివాడ అభివృద్ధి సమష్టి విజయం: ఎమ్మెల్యే రాము**

**గుడివాడలో స్పష్టమైన మార్పు తీసుకు రావడమే నా లక్ష్యం: ఎమ్మెల్యే రాము**

**పట్టణ వ్యాప్తంగా ఉన్న మెయిన్ రోడ్డు అభివృద్ధిపై అతి త్వరలో శుభవార్త చెబుతా: ఎమ్మెల్యే రాము**



గుడివాడ మార్చి 16 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) ప్రజా ప్రతినిధులు, అధికారులు ఇలా అందరూ సమిష్టిగా కలిసి పనిచేస్తేనే ప్రజా సమస్యల పరిష్కారం, గుడివాడ అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడలో స్పష్టమైన మార్పు తీసుకురావడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. గుడివాడ తాసిల్దార్ కార్యాలయం వద్ద ఏపీ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రూ.6.77కోట్లతో నిధులతో నిర్మిస్తున్న 33/11కేవీ నూతన సెమీ ఇండోర్ విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణ పనులను గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము బుధవారం భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. అనంతరం అధికారులు ,కూటమి నాయకులతో కలిసి భవన నిర్మాణ శిలాఫలకాన్ని ఎమ్మెల్యే రాము ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమయంలో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో గుడివాడ నియోజకవర్గానికి మూడు ఇండోర్ విద్యుత్ కేంద్రాలు మంజూరు అయ్యాయని తెలిపారు. త్వరలో మరో రెండు కేంద్రాల నిర్మాణ పనులను ప్రారంభిస్తామన్నారు. ప్రజలు మరియు ఆక్వా రైతుల విద్యుత్ కష్టాలను తెలిపిన వెంటనే మూడు కేంద్రాలు మంజూరు చేసిన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికు ఎమ్మెల్యే రాము ధన్యవాదాలు తెలిపారు. విద్యుత్ కేంద్రాల ఏర్పాటుతో లో ఓల్టేజి సమస్యలు పరిష్కారం అవ్వడమే కాక నాణ్యమైన విద్యుత్ అందించగలుగుతామన్నారు. ప్రజల్లో ఒకడిగా ఉంటూ, వారి కోణం నుండి ఆలోచిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానన్నారు. ప్రజా ప్రతినిధులైనా, అధికారులైన ప్రజలకు సేవ చేయడమే తమ లక్ష్యం అన్నారు. 2019నుండి 24 వరకు రాష్ట్రంలో జరిగిన విద్వాంసపాలనలో భాగంగా విద్యుత్ వ్యవస్థను సర్వ నాశనం చేస్తూ ప్రజలపై ట్రూ అప్ ల పేరుతో ఆర్థిక భారం వేశారని మండిపడ్డారు.



దేశంలో ట్రూ డౌన్ చేసిన ఘనత సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. పీఎం మోడీ సూర్య ఘర్ పథకంలో ఉన్న రాయితీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రాము సూచించారు. మంచి ప్రభుత్వం ఉంటే, అధికారుల పనితీరులో కూడా మార్పు వస్తుందని దానికి నిదర్శనం గుడివాడ నియోజకవర్గమేనని ఎమ్మెల్యే రాము అన్నారు. సమస్యలను పరిష్కరించడంలో అధికారులు బాధ్యతగా పనిచేస్తున్నారని ముఖ్యంగా ఇటీవల తుఫాను సమయంలో విద్యుత్ శాఖ కనబరిచిన పనితీరు ప్రశంసనీయమని కొనియాడారు. గుడివాడ పట్టణ వ్యాప్తంగా ఉన్న మెయిన్ రోడ్డు అభివృద్ధిపై త్వరలో ప్రజలకు శుభవార్త చెబుతానని ఎమ్మెల్యే రాము తెలిపారు. అధికారులు మాట్లాడుతూ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మోడల్ ఇండోర్ సబ్ స్టేషన్ గుడివాడలో నిర్మితమవ్వడం పట్టణంలోని అనేక ప్రాంతాల్లో నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, ఆర్డీవో బాలసుబ్రమణ్యం, విద్యుత్ శాఖ డి. ఈ జి. శ్రీనివాసరావు, ఎ. డి.బాపిరాజు, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ మాగంటి శ్రీనివాస్, తాసిల్దార్ కిరణ్ కుమార్, ఎండిఓ విష్ణు ప్రసాద్,టిడిపి నాయకులు లింగం ప్రసాద్, చేకూరు జగన్మోహనరావు,యార్లగడ్డ సుధారాణి,సిరిపురపు తులసీరాణి,మాదాల సునీత, మరీదు రోహిణి, విశ్వనాథ్,పూలవర్తి దేవిడ్, వంగపండు ఆదినారాయణ,కంచర్ల సుధాకర్,పోలాసి ఉమయ్య, పొట్లూరి కృష్ణారావు, రామిదేని వేణు బాబు,సయ్యద్ జబీన్ , విద్యుత్ శాఖ ఏఈలు శ్యామల,, బ్రహ్మానందం, శ్రీహరి, ఉష నియోజకవర్గ పరిధిలోని పలువురు కూటమి నాయకులు , విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

